ఓం నమో భగవతే శ్రీ రమణాయ

# రమణ భాస్కర

వ్యవస్థాపక సంపాదకులు : బి.వి.ఎల్.ఎన్.రాజు

సంపుటి : 17 సంచిక : 07 మార్చి 2012





రమణ భాస్కర
ఆధ్యాత్మిక మాస పత్రిక
పేజీలు : 20
గౌరవ సంపాదకులు
శ్రీమతి P.H.V. సత్యవతి (హైమ)
చందా
సంవత్సర చందా:రు॥ 150/-
విడి ప్రతి : రు॥ 15/-
చిరునామా
రమణ భాస్కర
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు – 534 265
ప॥గో॥ జిల్లా, ఆం॥ప్ర॥
పబ్లిషర్
సద్గురు శ్రీ నాన్నగారు
శ్రీ రమణ క్షేత్రం
జిన్నూరు – 534 265
08814 - 224747
9247104551

ఈ సంచికలో....

భీమవరం ....... 19-12-2011
జిన్నూరు ......... 09-01-2012

ప్రింటర్
శ్రీ భవాని ఆఫ్‌సెట్ ప్రింటర్స్
(దుడే శ్రీను) ఎస్.వి.ఆర్. కాంప్లెక్స్,
పాలకొల్లు, 9848716747

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 19-12-2011, భీమవరం)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

సుబ్రహ్మణ్యస్వామి కారణజన్ముడు. రాముడు, కృష్ణుడు విష్ణువు యొక్క అంశ అని ఎలా చెపుతారో అలాగ సుబ్రహ్మణ్యుడు శివుడి యొక్క అంశ అని చెపుతారు. బ్రహ్మణ్యుడు అంటే బ్రహ్మ స్వరూపం తెలిసినవాడు, సుబ్రహ్మణ్యుడు అంటే బ్రహ్మస్వరూపం పూర్తిగా తెలిసినవాడు అంటే ఉన్నది ఉన్నట్లుగా తెలుసుకొన్నవాడు. మనం నేను, నేను అంటాము. ఆ నేను అనేది శరీరం కాదు. నేను అనేది ఒక తలంపు. జీవుడు నేను అనే తలంపు రూపంలో వ్యక్తమవుతున్నాడు. ఆ జీవుడి గురించి చాందోగ్యోపనిషత్తులో సనత్‌కుమారుడు నారదుడికి బోధించాడు. సనత్‌కుమారుడే సుబ్రహ్మణ్యస్వామిగా వచ్చాడు అని చెపుతారు, యిది త్రిపురారహస్యం అనే గ్రంథంలో ఉంది. రాముడిలాగ, కృష్ణుడిలాగ సుబ్రహ్మణ్యస్వామికూడా రాక్షససంహారం చేసాడు. సనత్‌కుమారుడు పూర్తిగా వైరాగ్యం ఉన్న మనిషి, ఆయనకు ప్రపంచంతో ఏమీ సంబంధం లేదు, ఆయన మహాజ్ఞాని. దేవతలకు, రాక్షసులకు జరుగుతున్న పోరాటంలో సనత్‌కుమారుడిని దేవతలకు సైన్యాధిపతిగా తీసుకొని వస్తే రాక్షసులను జయించవచ్చు అని శివుడిని అడిగితే ఆయనను భూమి మీదకు తీసుకొనిరావటానికి శివుడు, పార్వతి సనత్‌కుమారుడి దగ్గరకు వస్తారు. శివుడు పార్వతి వెళితే వారిని కూర్చోమని కూడా అనలేదు. పెద్దలు వచ్చినప్పుడు మర్యాదచెయ్యాలి, నువ్వు కనీసం నిలబడకుండా నిర్లక్ష్యంగా ఉన్నావు, నిన్ను శపిస్తున్నాను అంటాడు శివుడు.

నీ శాపాల తోటి, వరాలతోటి నాకు సంబంధంలేదు. కోరికలు ఉన్నవాడికి వరాలు కావాలి, ఽ ో రి ఽ ˜ ల ు ఉన్నవాడికి శాపం అంటే భయం. ఓ మహాదేవా! నీవు శపించినా, నీవు వరాలు ఇచ్చినా అవి ఏమీ నాకు అక్కరలేదు అంటాడు. అయితే నీకు ఏమీ అక్కరలేదు అంటున్నావు, నాకు కావాలి అంటాడు శివుడు. నీకు ఏమి కావాలి అని శివుడిని సనత్కుమారుడు అడిగాడు. నువ్వు నాకు కుమారుడిగా జన్మించాలి అంటాడు శివుడు. నువ్వు మహాదేవుడివి, నువ్వు భూమి మీదకు రమ్మని కోరితే నేను అంగీకరిస్తాను కానీ స్త్రీ గర్భంలో ప్రవేశించి బయటకు రాను అంటాడు సనత్కుమారుడు. అప్పడు శివుడి మూడోనేత్రంనుండి సుబ్రహ్మణ్యుడు బయటకు వస్తాడు. మూడో నేత్రంలో నుండి వచ్చిన శక్తిని ముందు అగ్ని దేవుడు భరిస్తాడు, తరువాత గంగానది భరించింది. శరవణభవ అనే తటాకంలో పార్వతే నీరురూపంలో ఉంటుంది. శివుడి యొక్క శక్తిని గంగానది భరించలేక చివరగా ఆ తటాకంలో విడిచి పెట్టేసింది. ఆ శరవణభవ తటాకంలోనే సుబ్రహ్మణ్యుడు రూపం ధరించాడు. అక్కడ పార్వతి నీరు రూపంలో ఉంది కాబట్టి ఆరుగురు కృత్తికలు ఆయనకు పాలు ఇచ్చి పెంచారు, సుబ్రహ్మణ్యుడు ఆరుముఖాలతో ఆపాలు తాగేవాడు, అందుచేత ఆయనకు షణ్ముఖుడు అనే పేరు వచ్చింది. కృత్తికలతోటి పెంచబడ్డాడు కాబట్టి ఆయనను కార్తికేయుడు అని పిలుస్తారు.

సనత్కుమారుడు సుబ్రహ్మణ్యుడిగా జన్మిస్తే, ఆ సుబ్రహ్మణ్యుడే రమణస్వామిగా జన్మించారు అని గణపతిశాస్త్రిగారు చెప్పారు. శివుడిపట్ల రమణస్వామికి దేవుడు అనే భావన ఎప్పడూ లేదు, శివుడిపట్ల ఆయనకు ఎప్పడూ జనకభావన ఉండేది. ఏమీ సాధన లేకుండా, మానవ ప్రయత్నం లేకుండా దేవతలకు కూడా అందనటువంటి ఆత్మసాక్షాత్కారాన్ని ఆయన 16వ సంవత్సరంలోనే పొందారు. తరువాత ఆ దేహం యొక్క ప్రారబ్ధంననుసరించి అరుణాచలం రావటం జరిగింది. అరుణాచలేశ్వరుడి గుడిలోనికి ఆయన జీవితంలో ఒక్కసారే వెళ్ళారు. అరుణాచలం వచ్చిన రోజునే ఆయన గుడిలోనికి వెళ్ళారు మరల వెళ్ళలేదు. అంటే ఆయన హృదయంలో అంతర్యామిగా ఉన్న సద్వస్తువు ఆయనకు లభ్యమయ్యింది కాబట్టి ఇంక గుడులచుట్టూ తిరగవలసిన పని ఆయనకు లేదు. అంతర్ముఖమైనవాడికి కాని హృదయంలోఉన్న పరమాత్మ అర్థమవ్వడు కాబట్టి ఆయనకు శివుడు అని, విష్ణువు అని

పేరులు పెట్టి గుడులు నిర్మించారు. మన శరీరం ఎంత నిజమో, లోకం ఎంత నిజమో, గుడిలో ఉన్న దేవుడు కూడా అంతే నిజం. మీరు వెళ్ళి పూజించవచ్చు, ఆయనను వరాలు అడగవచ్చు, ఆయన ఇవ్వవచ్చు, ఇవన్నీ వ్యవహారికసత్యములే.

జీవకోటి అందరి హృదయాలలో అంతర్యామిగా ఉండి వారి దేహంయొక్క ప్రారబ్ధం ననుసరించి వారిని ఆడిస్తున్నాను అని పరమాత్మ చెప్పాడు. అంతార్యమిగా ఉన్న ఈశ్వరునికి శరణాగతి చెయ్యి. నేను కాశీలో ఉన్నాను, రామేశ్వరంలో ఉన్నాను, అరుణాచలంలో ఉన్నాను అని యిటువంటి మాటలు పరమాత్మ ఎక్కడ చెప్పలేదు. రామకృష్ణ పరమహంస ఏమని చెప్పారు అంటే మీరు బంధువులకు, స్నేహితులకు ఎడ్రసు కరెక్టుగా వ్రాసి ఉత్తరం పోస్టు చేస్తే ఆ ఉత్తరం మీరు వ్రాసిన ఎడ్రసుకు తప్పనిసరిగా చేరుతుంది అలాగే మీరు చేసే పూజలను, ప్రార్థనలను ఈశ్వరుడు అందుకొంటాడు. అది ఎంత నిజమో ఇది కూడా అంతే నిజం కాని మీకు ఉత్తరాలమీద, పోస్టుమేన్ మీద ఉన్న నమ్మకం కూడా పరమాత్మ మీద మీకు లేదు.

మీరు ధర్మంగా ఉంటే మిమ్మల్ని అర్థం వరిస్తుంది, మీరు అధర్మంగా ఉంటే అనర్థం మిమ్మల్ని వరిస్తుంది. ఈ రెండు మాటలు మీరు బాగా గుర్తుపెట్టుకోండి.

నిన్నటిరోజు అయిపోయింది, అది మరల రాదు. రేపటిరోజు ఎలా ఉంటుందో మనకు తెలియదు. అందుచేత ఈ రోజును అంటే వర్తమానకాలాన్ని బాగా ఉపయోగించుకోవాలి. గతించిన గొడవలు వద్దు, రేపటి గురించి గాలిలో మేడలు కట్టవద్దు. వర్తమానకాలంలో ఎలా జీవించాలో నేర్చుకో. మామూలుగా జీవుడు చేసే పొరపాటు ఏమిటి అంటే జరిగిపోయిన గొడవలను గురించి బెంగపెట్టుకోవటం, రాబోయే గొడవల గురించి ఏదో ఊహించు కోవటం, వర్తమానకాలాన్ని వదిలేయటం. ఈ పొరపాటును నువ్వు చెయ్యవద్దు. నువ్వు మంచి పనులు ఎందుకు చెయ్యాలి అంటే మంచితనం వలననే జ్ఞానం రాదు కాని మంచితనం మనస్సును పవిత్రంచేస్తుంది. పవిత్రమైనమనస్సు అంతర్ముఖమవుతుంది. బహిర్ముఖమైనమనస్సుకు ఈ శరీరాలు, చావులు, పుట్టుకలు, కష్టాలు, నష్టాలు ఇవి అన్నీ కాని అంతర్ముఖమైన మనస్సుకు ఈ గొడవలు ఏమీ లేవు. కుయుక్తులవలన, కుతంత్రాల

వలన మనస్సు అంతర్ముఖమవ్వదు. మనస్సును ఏకాగ్రం చెయ్యాలి, పవిత్రం చెయ్యాలి అంటే నువ్వు మంచిని ప్రేమించాలి, మంచిగా జీవించాలి అప్పుడు మాత్రమే నీ మనస్సు అంతర్ముఖమవుతుంది. అంతర్ముఖమైన మనస్సుకు ఆత్మానుభవం కలుగుతుంది. గాంధీ గారికి మూడు కోతుల బొమ్మ ఆదర్శం. ఒక కోతి చెవులు మూసుకొంటుంది, ఒకటి కళ్ళు మూసుకొంటుంది, ఒకటి నోరు మూసుకొంటుంది. అంటే చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు. నువ్వు మంచి గురించి ఆలోచించు, మంచిగా జీవించు. నువ్వు ఎప్పడూ పాజిటివ్‌గా ఉండాలి కాని నెగిటివ్‌గా ఉండకూడదు.

రమణమహర్షిగారు చెప్పింది అక్షరసత్యం కాని అది మనకు అనుభవంలో లేకపోవటం వలన, మన మనస్సులో ఉన్న మాలిన్యం కారణంగా ఆ మాటలు మనకు అర్థం కావటం లేదు. నువ్వు ఈ శరీరంలో ఎంతకాలం ఉండాలి, నీ శరీరం ద్వారా ఎప్పడు ఏ పని జరగాలి అనేది ఈశ్వరుడు నిర్ణయిస్తాడు. నువ్వు నీ యిష్టం వచ్చినట్లు అనుకో. అనుకొనేది జీవుడి సంకల్పం, జరిగేది ఈశ్వర సంకల్పం. నువ్వు యితరులకు ఏది ఇచ్చినా అది నీకే తిరిగి వస్తుంది అని నేను ఎవడను అనే పుస్తకంలో భగవాన్ వ్రాసారు. అంటే ఎదుటివారికి ఏ రూపంలో నువ్వు సహాయం చేసినా అది నీకే తిరిగి వస్తుంది. నేను ఈ మధ్య గీతాంజలి రిఫర్ చేస్తూ ఉంటే అందులో ఏమని ఉందంటే ఒక బీదవాడు అలా దారిన పోతున్నాడు. ఈశ్వరుడు బీదవాడి రూపంలో వాడికి ఎదురుగా వచ్చి నాకు ఏమైనా ఇస్తావా అని అడిగాడు. వీడికి ఇవ్వటం ఇష్టమేకాని వాడి దగ్గర ఏమీలేదు. వాడి దగ్గర ఉన్న సంచిని దులిపితే ఒక వడ్ల గింజ ఉంది. ఈ వడ్ల గింజ తప్ప నా దగ్గర ఏమీ లేదు అని చెప్పి ఆ వడ్లగింజను ఆయనచేతిలో పెట్టాడు. సరే నీ దగ్గర ఉన్నదే ఇచ్చావు, చాలా సంతోషం అన్నాడు. వాడు ఇంటికి పోయిన తరువాత ఒక్క వడ్ల గింజే ఇచ్చాము, ఇంకేమీ లేవు అనుకొంటూ ఆ సంచిని దులిపాడు. ఆ సంచిలో నుండి వడ్లగింజ అంత బంగారం రాలి పడింది. దీనినిబట్టి ఇతరులకు ఏమి ఇచ్చినా తిరిగి వచ్చేస్తుంది అని అర్థమవుతోంది కదా, ఇతరులకు ఏమి ఇచ్చినా తిరిగి నీకే వచ్చేస్తుంది అని తెలియక ఏవో త్యాగాలు చేసాను అనుకొంటున్నావు.

భగవంతుడు అంతటా ఉన్నాడు, ఆయన అనుగ్రహం అంతటా ఉంది. ఈశ్వరుని

ప్రణాళికను బట్టి ఈ సృష్టి అంతా నడుస్తోంది. మీరు అనుకున్నట్లు జరిగితే భగవంతుని అనుగ్రహం ఉన్నట్లు, మీరు అనుకొన్నట్లు జరగకపోతే ఆయన అనుగ్రహం లేనట్టు అలా అనుకోవద్దు. కేవలం అన్నం తినటానికి, బట్టలు కట్టుకోవటానికి మనం ఈ భూమి మీదకు రాలేదు. మీకు కొన్ని పాఠాలు నేర్పటానికి, మీచేత కొంత అభ్యాసం చేయించటానికి, కొంత వైరాగ్యం ఇవ్వటానికి, మీకు కొంత స్పిరిట్యువల్ స్టేటస్ తీసుకొని రావటానికి కొన్ని సంఘటనలు అలా జరుగుతూ ఉంటాయి. ఆ సంఘటనలు అలా ఎందుకు జరిగాయి అని అనుకోకుండా ఆ సంఘటనల నుండి మనం పాఠాలు నేర్చుకోవాలి. కొన్ని సంఘటనల వలన నీకు ఏదో చెడ్డ జరిగిపోతుంది అని అనుకొంటావు. నువ్వు అనుకొన్న చెడ్డ జరగదు సరికదా దాని వలన మంచి జరగవచ్చు. అందుచేత నీకు ఏ సంఘటన జరిగినా దాని ద్వారా నీకు పాఠాలు నేర్పటానికే తప్ప వేరే ఉద్దేశం ఏమీలేదు. వాటిద్వారా నీకు స్పిరిట్యువల్ గ్రోత్ రావాలి అందుచేత ఆ సంఘటనలను అలా జరిగేటట్టు చూస్తూ ఉంటాడు.

భగవంతుడు నీలోపలే ఉన్నాడు. ఈ విషయాన్ని గ్రహించటానికి నువ్వు రోజూ చేసే పనులు మానేసి ఇల్లు విడిచిపెట్టి పారిపోనక్కరలేదు. అలా పారిపోతే సోమరితనం వస్తుంది కాని జ్ఞానం రాదు. వాంఛలు తగ్గించుకోవాలి. కుటుంబ సభ్యుల పట్ల మన డ్యూటీ చేయాలి, వారి పట్ల మమకారం తగ్గించుకోవాలి. సంచితం, ఆగామి, ప్రారబ్ధం ఇవి అన్నీ దేహానికే. రమణసిద్ధాంతంలో అసలు ప్రారబ్ధంలేదు. ఆధ్యాత్మికపురోగతి వచ్చేకొలది నువ్వు మనో దేహములతో విడిపోతావు. ప్రారబ్ధం మనోదేహాలకే కాని చైతన్యానికి ప్రారబ్ధం లేదు. మీకు చైతన్యానుభవం కలిగితే యిప్పుడు మేము ఉన్నాము అని మీరు ఎలా అనుకొంటున్నారో శరీరం పోయిన తరువాత కూడా ఉంటాము అని మీకు తెలుస్తూ ఉంటుంది. ఆ ఉండటమే భగవంతుడు. అక్కడ ఉన్నది శాంతి, ఆనందం. అది మీరు మనస్సుతో ఊహించవద్దు, అది అనుభవైకవేద్యం. గురువు యొక్క అనుగ్రహం లేకుండా మీకు ఆత్మానుభవం కలుగదు. మేము ప్రారబ్దాన్ని అనుభవిస్తున్నాము అని ప్రారబ్దం గురించి ఆలోచిస్తూ కాలాన్ని పాడుచేసుకోవద్దు. మనస్సును అంతర్ముఖపరచటానికి ప్రయత్నం చేయండి. మనస్సు అంతర్ముఖమైన వాడికి ప్రారబ్దం ఏముంది? జ్ఞానం అంటే ఏమిటి అని రామకృష్ణుడిని అడిగారు. నువ్వు నేను, నేను అంటున్నావు కదా! ఆ నేను నేను కాదని తెలుసుకోవటమే

జ్ఞానం. అది నీకు అనుభవంలోనికి రావాలి. నువ్వు రేపు చనిపోతావు అని డాక్టరుగారు చెపుతారు అనుకోండి, నువ్వు దానిని ఫేస్ చెయ్యాలికాని భయపడాల్సిన అవసరంలేదు. ఈ శరీరం చనిపోయిన మనం ఉంటాము అనే అనుభవం ఎవడికైతే కలిగిందో వాడికి శరీరం పోయినప్పుడు ఎర్రచీమ కుట్టినట్లు కూడా వాడికి అనిపించదు. ఎందుచేతనంటే శరీరం పోయిన మనం ఉంటాము అన్న సంగతి వాడికి అనుభవంలో ఉంది కాబట్టి వాడికి ఏమీ అనిపించదు, యిట్ మేక్స్ నో డిఫరెన్స్.

అహంకారం, మమకారం ఈ రెండు కారాలు స్లోగా తగ్గించుకుంటూ రావాలి. కుటుంబ సభ్యులపట్ల మీ డ్యూటీ మీరు చెయ్యాలికాని మనస్సులో వారిని మోయకూడదు. రామకృష్ణుడు ఏమని చెప్పాడు అంటే మీ ఇంటికి వచ్చిన పని మనిషి మీ ఇంట్లో వారితో ఎలా ప్రవర్తిస్తుందో మీరు కూడా మీ ఇంట్లోవారితో అలా ప్రవర్తించాలి, అప్పుడు మీకు వైరాగ్యం వస్తుంది. పనిమనిషి మీ పిల్లలను ముద్దుపెట్టుకొంటుంది, ఆడిస్తుంది, అన్నం పెడుతుంది, బాబూ బాబూ అని వారిని ఎత్తుకొని తిప్పుతుంది కాని హృదయాంతరాళాల్లో ఈ పిల్లలు మనవారు కాదు అని ఆవిడకి తెలుస్తూ ఉంటుంది, ఆరకంగా మీరు కూడా జీవిస్తే మీరు తరిస్తారు లేకపోతే చీకటిలో కూరుకొనిపోతారు. ప్రతీ మనిషికి కొంతవైరాగ్యం ఉండాలి. వైరాగ్యం లేనివారు బెంగలు పెట్టుకొంటారు. ఇంట్లో ఉన్న మనుషులతో రాజీపడటం నేర్చుకొన్నావు కదా అలాగే భగవంతుడు తీసుకొని వచ్చే సంఘటనలతో రాజీపడు. మీ ఇంట్లో ఉన్న పదిమందే మీ కుటుంబం అనుకొంటున్నారు కాని మీకు కోరికలు తగ్గిపోతే, దేహబుద్ధి తగ్గిపోతే ప్రపంచం అంతా మీ కుటుంబంకిందే కనిపిస్తుంది. నీకు పెర్సనల్‌లైఫ్ తగ్గిపోతే యూనివర్సల్ లైఫ్ వస్తుంది.

మనుషులు మనకు ఉన్న డబ్బును చూస్తారు, చదువు చూస్తారు, అధికారం చూస్తారు. ఇవన్నీ బాహ్యవిషయాలు. మనకు జ్ఞానం ఇచ్చేవాడు, పరమాత్మ ఇవి ఏమీ చూడడు. మనకు చదువు ఉందా, ధనం ఉందా, అధికారం ఉందా ఇవి ఏమీ ఆయనకు అక్కరలేదు, హృదయంలో ఎలా ఉన్నాము అనేది చూస్తాడు, అదే ముఖ్యం. ఇప్పుడు నేను ఏదో మాట్లాడుతున్నాను, నా మాటలను పరమాత్మ చూడడు. నేను హృదయంలో ఎలా ఉన్నాను, ఏ ప్రేరణ బట్టి ఈ మాట నాకు వస్తోంది అనేది పరమాత్మ చూస్తాడు. ఆయన మనలో

అంతర్యామిగా ఉన్నాడు, మనం ఆయనను మోసం చేయలేము. జపం, ధ్యానం చేసుకోండి, వద్దని నేను చెప్పటంలేదు. అసలు మీ మనస్సుకు చాపల్యం ఎందుకువస్తోంది అని ముందు చూసుకోండి. ఏకారణం వలన, ఏ కోరికవలన, ఏ వాసనలవలన మనస్సు బహిర్ముఖం అవుతోంది అని చూసుకొని, ఆ వాసన ఎంత వరకు పల్చబడుతోంది, ఆ వాసనను బయటకు లాగి కాల్చి బూడిద చేయగలుగుతున్నామా అనేది ముఖ్యంగా మీరు చూసుకోవాలి. మన మనస్సును బాహ్యముఖం చేసే విషయాలు ఎంతవరకు తగ్గుతున్నాయి అనేదానిమీదే మన ఆధ్యాత్మిక అభివృద్ధి ఆధారపడి ఉంది. మన మాటలో, చేతలో, ఆలోచనలో రజోగుణం తగ్గుతూ ఉండాలి, తమోగుణం తగ్గుతూ ఉండాలి. నువ్వు ఏ పని చేసినా క్వయిట్‌గా, కామ్‌గా, కూల్‌గా, స్లోగా చేసుకొంటూ వెళ్ళాలి, అది ఇతరులకు తెలియాలి అని నువ్వు అనుకోకూడదు. నువ్వు ఏదైనా మంచి పని చేసినా అది ఇతరులకు తెలియాలి అనుకుంటే దానివలన అహంకారం పెరిగిపోతుంది. నువ్వు ఇతరులకు ఏదైనా చెపుతూ ఉంటే అది విమర్శించినట్లు ఉండకూడదు, సలహా చెప్పినట్లుగా ఉండాలి. ఇప్పుడు నీ కుటుంబం ఒక్కటే ప్రపంచం అనుకొంటున్నావు. నీ చైతన్యస్థాయి పెరిగినప్పుడు ఈ ప్రపంచం అంతా నా కుటుంబం అనుకొంటావు, ఇప్పుడు నీ కుటుంబ సభ్యులపై చూపిస్తున్న ప్రేమ చైతన్యస్థాయి పెరిగినప్పుడు ప్రపంచం అంతా పాకిపోతుంది. ఇప్పుడు నీ కుటుంబ సభ్యులకు ఆప్యాయతను పంచిపెడుతున్నావు నీ చైతన్యస్థాయి పెరిగితే అప్పుడు నేచురల్‌గా ప్రపంచానికంతా పంచిపెడతావు.

మీరు టీచింగు అంతా చెప్పి చెప్పి ఇదంతా మాయే అంటున్నారు, ఈ బంధం మోక్షం ఇవి ఏమీ చైతన్యంలో లేవు అంటున్నారు అని ఆచార్యులవారిని అడిగారు. ఆచార్యులవారు ఏమని చెప్పారు అంటే నీకు నిద్రలో ఏదైనా పులి వచ్చి నీమీద పడినట్లు స్వప్నం వచ్చింది అనుకో అప్పుడు నీకు భయం కలుగుతుంది, వెంటనే మెలుకువ వస్తుంది. స్వప్నంలో వచ్చిన పులి అబద్ధమేకాని నీకు మెలుకువ రావటం నిజం. నేను చెప్పే టీచింగ్ అంతా అబద్ధం అయినా, అది అంతా మాయ అయినా కూడా అబద్ధమైన పులి నీకు ఎలా మెలకువ తీసుకొని వచ్చిందో అలాగే నా టీచింగ్ నిన్ను హృదయంలోనికి మేల్కొలుపుతుంది అని చెప్పారు.

పని విడిచిపెట్టి ఎక్కడికి పారిపోవద్దు. పనికి జ్ఞానానికి విరోధం లేదు. నీ శరీరం

ఏ పని మీద ఈ భూమి మీదకు వచ్చిందో నీకు ఇష్టం ఉన్నా, ఇష్టం లేకపోయినా ఆ పనిని భగవంతుడు నీచేత చేయిస్తాడు. ఆ పని నువ్వు ఎలాగూ చేయాలి కాబట్టి ఇష్టంతో చేసేయి. ఇష్టంతో చేస్తే పాతవాసనలు పోతాయి, కొత్త వాసనలు రావు. అయిష్టంతో చేస్తే నీకు జన్మలను తీసుకొనివచ్చే సంస్కారాలు పెరిగిపోతాయి. దేహప్రారబ్ధంలో నీకు నియమింపబడిన పని నుండి నువ్వు తప్పించుకోవాలి అనుకొన్నా తప్పించుకోలేవు. కాని మనస్సును అంతర్ముఖం చేసుకోవటానికి చేసే సాధన నీ చేతిలో ఉంది. దానికోసం నీవు శ్రద్ధగా సాధనచేస్తే, గురువు అనుగ్రహం వలన నీకు లోచూపు కలిగితే అప్పుడు నీవు చేసేపనులు ఏమీ నిన్ను బాధించవు, అవి నిన్ను బంధించవు, అప్పుడు ఏ పని చేసినా చెయ్యనివాడితో సమానం.

మన సాధనను, భక్తిని పూజగదికి పరిమితం చేయవద్దు. అస్తమాను పూజగదిలో కూర్చొని ఉండలేముకదా. మనకు ఇష్టంలేకపోయినా కుటుంబంతోటి, సమాజంతోటి ఉన్న సంబంధాలనుండి తప్పించుకోలేము. మనం మాట్లాడేమాటల ద్వారా, మన జీవనవిధానం ద్వారా దేహాభిమానాన్ని తగ్గించుకొంటూ రావాలి, అదే పెద్ద సాధన. నువ్వు తొందరపడవద్దు, చీమలాగ నెమ్మదిగానే నడువుగాని గమ్యాన్ని మర్చిపోవద్దు. నీ మనస్సుకు నచ్చజెప్పి దానిని నెమ్మదిగా స్వాధీనం చేసుకో. నువ్వు తొందరపడితే అది ఎదురుతిరుగుతుంది.

కాశీ వెళ్ళు, రామేశ్వరం వెళ్ళు దేవాలయాలు చూసిరా అని ఇటువంటి మాటలు చెప్పకుండా ఈ నేను ఎవడను అనే గొడవ ఏమిటి అని ఎవరో భగవాన్‌ను అడుగుతున్నారు. భగవాన్ ఏమంటున్నారు అంటే నీ దేహప్రారబ్ధంలో కాశీ వెళ్ళవలసి ఉంటే వెళతావు, నేను వద్దన్నా నువ్వు మానవు. అది ఈశ్వర నిర్ణయం. దేహం యొక్క ప్రారబ్ధాన్ని బట్టి దేహం నడుస్తూ ఉంటుంది. నువ్వు కాశీలో ఉన్నా, భీమవరంలో ఉన్నా, ఎక్కడ ఉన్నా నీ మనస్సును అంతర్ముఖం చేయటానికి ప్రయత్నం చెయ్యి. నీ మనస్సుకు లోచూపు కనుక కలిగితే అప్పుడు బాహ్యప్రారబ్దం నీకు అనుకూలంగా ఉన్నా, ప్రతికూలంగా ఉన్నా అది నిన్ను ఏమీ చెయ్యదు, అది నిన్ను బంధించదు. అందుచేత మనస్సును అంతర్ముఖం చేయటానికి, మనస్సుకు వైరాగ్యం నేర్పటానికి కొంత ప్రయత్నం చెయ్యండి. ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండండి. ఆహార నియమం ఉంటే దేహం ఆరోగ్యంగా ఉంటుంది. సాధన బాగా

జరుగుతుంది. మనస్సు అంతుర్ముఖం అవ్వటానికి అది సహకరిస్తుంది. ఈ ప్రపంచంలోనికి నేను ఎందుకు వచ్చాను అని ఒకరు భగవాన్‌ను అడుగుతున్నారు. శరీరంతోటి ఈ భూమి మీదకు రావటం వలన నీ మనస్సులో ఏ బలహీనతలు ఉన్నాయో ప్రపంచం చెపుతుంది. నీ బలహీనతలను ప్రపంచం తీయదు. సాధనచేసి నువ్వే వాటిని తొలగించుకోవాలి. నువ్వు కంగారుపడవద్దు. బలహీనతలను తొలగించుకోవటానికి స్లోగా ప్రయత్నం చేసుకొంటూ రావాలి. స్వప్రయత్నం, కాలపరిపక్వం, ఈశ్వర కటాక్షం. నువ్వు సిన్సియర్‌గా ప్రయత్నం చేస్తూ ఉంటే ఈశ్వరునిదయ వస్తుంది. ఎంత బరువైన బలహీనతలు నీలో ఉన్నప్పటికీ ఆ అనుగ్రహంలో అన్నీ కొట్టుకొనిపోతాయి. ఆనందసముద్రం నీ హృదయంలో ఉంది. అది ఒక్కసారిగా పొంగి నీ సహస్రారంలోనికి వస్తే నీవు తట్టుకోలేవు. గురువు ఏమి చేస్తాడు అంటే కుళాయిలో నీరు వచ్చినట్లుగా నెమ్మదిగా ఆనందాన్ని నీకు తీసుకొనివస్తాడు.

రమణమహర్షిగారు అరుణాచలం ఎలా వచ్చారు? నువ్వు యోగిలాగ కనిపిస్తున్నావు నీ బోటివాడికి ఇంటిదగ్గర పని ఏముంది? ఎక్కడికైనా పోరాదా అంటాడు అన్నగారు. ఈయన అప్పటికే యోగి అయ్యి ఉన్నాడని ఆయనకు తెలియదు. అన్నగారిచేత ఆ మాటలు అనిపించినవాడు అరుణాచలేశ్వరుడు, అరుణాచలం వెళ్ళాలనే తలంపు ఇచ్చినవాడు అరుణాచలేశ్వరుడు, లోపల ఉండి పనిచేసేవాడు ఈశ్వరుడే. రమణమహర్షిగారికి ఇల్లు విడిచిపెట్టి అరుణాచలం వెళ్ళవలసిన టైము వచ్చేసింది కాబట్టి ఇదంతా అరుణాచలేశ్వరుడే చేసాడు లేకపోతే అన్నగారు ఎవడు ఆ మాటలు అనటానికి. చిన్ననాటి స్నేహితుడు ఒకరు భగవాన్‌తో ఏమన్నాడు అంటే మీరు నాతో స్నేహంగా ఉండేవారు కదా అరుణాచలం వెళ్ళి పోతున్నాను అని ఎప్పుడూ నాతో చెప్పలేదే అన్నాడు. నాకే తెలియనప్పుడు నీకు ఏమి చెపుతాను. వూరికే అనుకొన్నాను, లేచాను, అరుణాచలం వచ్చేసాను అన్నారు.

ఇంటి దగ్గర ఏ సంఘటన జరిగినా కొంతమంది దానిని సీరియస్‌గా తీసుకుంటారు. టేక్ ఇట్ ఈజీ. మనిషి అయ్యాక జీవితంలో అనేక సంఘటనలు జరుగుతూ ఉంటాయి. కొంతమంది మిమ్మల్ని అగౌరవపరచవచ్చు, రకరకాలుగా మాట్లాడవచ్చు, ఇవన్నీ సీరియస్‌గా తీసుకుంటే శరీరంలో జబ్బులు పెరిగిపోతాయి. పరిసరాలలో రకరకాల మనుషులు

ఉంటారు. వారితో కొంచం రాజీపడటం నేర్చుకో. అంటే పేచీలు పెట్టుకోవద్దని చెప్పటం. వాళ్ల చెడ్డపద్ధతిని వారు విడిచిపెట్టనప్పడు నీ మంచిపద్ధతిని నువ్వు విడిచిపెట్టటం ఎందుకు? నీ పద్ధతిని నువ్వు విడిచిపెట్టకు. మాటల విషయంలో, ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండు. నువ్వు తీసుకునే ఆహారం యొక్క ప్రభావం మనస్సుమీద ఉంటుంది. అందుచేత ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండు. నాకు మాంసం, చేపలు తినే అలవాటు ఉంది. తినమంటారా? మానేయమంటారా? అని భగవాన్‌తో అంటే ఆయన తినమని చెప్పటంలేదు, మానేయమని చెప్పటంలేదు, సాధన ప్రారంభదశలో ఉన్నప్పడు వాటిని తగ్గించేయటమే మంచిది, వాటి వలన రజోగుణం, తమోగుణం పెరిగే అవకాశం ఉంది అన్నారు.

**(సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 09-01-2012, జిన్నూరు)**

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ఈరోజు భగవాన్ జయంతి. మహాత్ములకి జయంతులు జరపటం వలన వారికి వచ్చే లాభం లేదు, వారు చెప్పిన మంచిమాటలు స్మరించుకొని తరించటానికే ఈ జయంతి సభలు జరుపుతారు. మన జిన్నూరు గ్రామంలో రమణ జయంతి 1958లో ప్రారంభించాము. మన ప్రాచీనులు వేదాలకి ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చారు. వేదాలు యొక్క అంతములో ఉపనిషత్తులు ఉన్నాయి. ఉపనిషత్తులలో ఉన్న సారాన్నే వేదాంతము అనిపిలుస్తారు. ఉపనిషత్తులు కంటే ఈ మధ్యకాలంలో వచ్చిన రామకృష్ణుడు, రమణ భగవాన్, అరవిందుడు సబ్జక్టు చాలా బాగా చెప్పారు. బ్రహ్మము గురించి వాళ్ళు చెప్పవలసినది డైరెక్టుగా చెప్పారు.

చాందోగ్యోపనిషత్తులో నారదుడు “నేను చాలా విద్యలు నేర్చుకున్నాను, నాకు ప్రపంచములో చాలా గౌరవం ఉంది, బాహ్యంగా నాకేమీ లోటులేదు కానీ నాకు దుఃఖం ఆగటం లేదేమిటి?” అని సనత్‌కుమారుడిని అడిగాడు. అప్పడు సనత్‌కుమారుడు అన్నాడు “నువ్వు భౌతిక విద్యలు నేర్చుకున్నావు, సమాజంలో నీకు గౌరవం తీసుకువచ్చే విద్యలు, పొట్ట బాగా వెళ్ళిపోయే విద్యలు ఈ మిద్యావిద్యలు నేర్చుకున్నావు కానీ నువ్వు సత్యవిద్య నేర్చుకోలేదు. నువ్వు నేర్చుకున్నది అంతా అజ్ఞానానికి సంబంధించినదేకాని, జ్ఞానానికి సంబంధించినది కాదు. అందుచేత నీకు దుఃఖం పోవటంలేదు. ప్రపంచములో ఏ వస్తువులోను, ఏ పదార్థంలోను సుఖంలేదు, శాంతిలేదు. ఒక్క చైతన్యములోనే సుఖం ఉంది. దేనిని